# ప్రజల మాట ప్రగతి బాట

సికింద్రాబాద్ నియోజకవర్గం

## ● ఎన్నికల ప్రచార సిత్రాలు



ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలకు సూచిస్తున్న పద్మారావు గౌడ్



దివ్యాంగుడిని ఆప్యాయంగా పలకరిస్తున్న పద్మారావు గౌడ్



గులాబీ జోష్: పార్టీశ్రేణులతో కలిసి నృత్యం చేస్తున్న పద్మారావు

## నేటి నుంచి సీతాఫల్‌మండిలో పద్మారావు ప్రచారం

సికింద్రాబాద్,నవంబర్ 20: డిప్యూటీ స్పీకర్,బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావుగౌడ్ ప్రచార పాదయాత్ర నేటి నుంచి (మంగళవారం) సీతాఫల్‌మండిలో జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లూరి అనిల్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా సీతాఫల్‌మండి అంబేడ్కర్ విగ్రహం నుంచి ప్రారంభం అవుతుంది. అనంతరం టీఆర్టీ క్వార్టర్స్ ,బీదల బస్తీ, షాబాజ్ గూడ,గ్రీన్ కార్నర్ హోటల్ ,మధురానగర్,ఎస్ ఆర్ హాస్పిటల్ బ్యాక్ సైడ్, పార్సిగుట్ట ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ఉదయం 10 గంటలకు ప్రచార పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు.

## సెల్ టవర్‌ను తొలగించండి

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 20: ఉస్మానియా యూనివర్సిటీలోని సెంటెనరీ లేడీస్ హాస్టల్‌పై నెలకొల్పిన సెల్ టవర్‌ను తొలగించాలని పీడీఎస్‌యూ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఓయూ చీఫ్ వార్డెన్ డాక్టర్ కొర్రెముల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పీడీఎస్‌యూ నేతలు మాట్లాడుతూ సెల్ టవర్ నుంచి వస్తున్న రేడియేషన్‌తో హాస్టల్‌లోని విద్యార్థినులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేడియేషన్‌తో విద్యార్థులు తలనొప్పి, మైగ్రేన్, ఒంటి నొప్పులు వంటి అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు నాగరాజు, శ్రవణ్, సుమన్, శ్రావణి, మనీషా, అనూష, నిహారిక, కాసింబి, సంపత్, ప్రవీణ్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా పద్మారావుకు మంగళహారతితో స్వాగతం పలుకుతున్న స్థానిక మహిళలు



అరుగుపై కూర్చొని స్థానిక మహిళలకు సంక్షేమ ప్రభుత్వం గురించి వివరిస్తున్న పద్మారావు గౌడ్

# ఏ గట్టున ఉంటారో తేల్చుకోండి

- ఢిల్లీకి తాకట్టు పెట్టే పాలన కావాలా
- బీఆర్ఎస్ సంక్షేమ పాలన కావాలా
- ప్రచార యాత్రలో భాగంగా స్థానికులతో పద్మారావుగౌడ్

అడ్డగుట్ట, నవంబర్ 20 : అడ్డగుట్టను అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అడ్డగుట్టలో స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్‌తో కలిసి సోమవారం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని బీడీ సెక్షన్, వడ్డెరబస్తీ, రియో పాయింట్, తుకారాంగేట్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఓటు అభ్యర్థించారు. పద్మారావు పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం పద్మారావు మాట్లాడుతూ.. స్థానికుల అభిమతాలకు అనుగుణంగా అడ్డగుట్టలో అన్నిరకాల సదుపాయాలను కల్పించామని ఆయన తెలిపారు.

- రూ.72 కోట్లతో తుకారాంగేట్ ఆర్‌యూబీని నిర్మించామని, రూ.13 లక్షలతో 30 పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నామని ఆయన అన్నారు.
- సీతాఫల్‌మండిలో జూనియర్, డిగ్రీ కళాశాలను నిర్మించే బాధ్యత చేపట్టి, దానికిగాను రూ.30 కోట్ల నిధులను సాధించామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి, నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, నేతలు నక్కమధు, శ్రీనివాస్ గౌడ్, సత్తయ్య గౌడ్, వడ్డెర ఎల్లయ్య, అమర్, పల్లపు మహేష్, దేవయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.



మహిళకు నమస్కరించి ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావు గౌడ్

## ఆటోడ్రైవర్ అన్నా.... కారును గుర్తుంచుకో...

ఎన్నికల ప్రచారంలో భాగంగా పద్మారావు తనయుడు రామేశ్వర్ గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి అడ్డగుట్టలో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను అందజేసి కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్రాంతికుమార్ గౌడ్, నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేష్ గౌడ్(పెద్దన్న), నేతలు ఏఆర్ కృష్ణ, ప్రకాష్, గోవిందన్, వెంకటేశ్వర్ రావు, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



ఆటోడ్రైవర్‌కు మ్యానిఫెస్టోను అందజేస్తున్న పద్మారావు తనయుడు రామేశ్వర్ గౌడ్



అడ్డగుట్టలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న పద్మారావు గౌడ్



పద్మారావుకు గుమ్మడికాయతో దిష్టి తీస్తున్న దృశ్యం



ప్రచారంలో భాగంగా మహిళలు, యువకులతో పద్మారావు గౌడ్